ఏప్రెల్ 21, 2014

# ప్రచార డయరీ 21/04/2014

**అరుణ్ జైట్లీ**

(రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు)

## కేప్టన్ గారు జగదీశ్ టైట్లర్ గారికి వంతపాడడం – వితండవాదం

1984 ఎప్పుడూ ఒక పీడ కలగా మిగిలిపోతుంది. శ్రీమతి ఇందిరా గాంధిని హత్య చేసిన తరువాత అమాయక సిక్కులపై జరిగిన హింస భారత ప్రజాస్వామ్యముపై ఒక చెరగని మచ్చగా మిగిలింది. నిజానికి అమాయకులను వేలసంఖ్యలో చంపడం అనేది ఆలోచనాతీతం. దానికంటే హీనమైనది ఏమిటంటే ఆ హింసకు ఒడిగట్టిన వారిని శిక్షించక పోవడము.

వారికి ప్రభుత్వ యంత్రాంగము తోడయ్యిందని తెలుస్తూనే ఉన్నది. ఆ హింసకు పాల్పడిన వారు ఎవ్వరిపైనా పోలీసులు కాల్పులు జరపలేదు. అంతేగాకుండా వారు దోపిడీ చేయడానికి, హింసకు పాల్పడేందుకు సహాయపడ్డారు. కొన్ని సంవత్సరాల వరకు వారిపై ఎఫ్.ఐ.ఆర్. లను కూడా నమోదు చేయలేదు. అరెస్టులు చేయలేదు. అప్పుడు ప్రధాన మంత్రిగా ఉన్న రాజీవ్ గాంధి హింసను రాజకీయముగా సమర్ధించారు. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం నియమించిన జస్టిస్ రంగనాథ్ మిశ్ర కమిషన్ ఈ ప్రభుత్వ మద్దతుతోజరిగిన హింసను కప్పిపుచ్చారు. దీనికి బదులుగా ఆయన పదవీకాలము ముగిసిన తరువాత అతడిని కాంగ్రెస్ పార్టీ తరపున రాజ్య సభ సభ్యునిగా పట్టం కట్టారు. ఎన్.డి.ఎ. ప్రభుత్వం కాలములోనే దీనిని పరిశీలించేందుకు జస్టిస్ నానావతి కమిషన్ ను వేయడం జరిగింది, అది నిజాలను బయట పెట్టింది. అప్పటినుండి పరిశోధక సంస్థలు హింసకు బాధ్యులైన వారిలో చాలా మందిని కోర్టువిచారణకు నిలబెట్టారు.

అప్పుడు నిజాన్ని కనుగొనడం పరిశోధక సంస్థలు, న్యాయ వ్యవస్థ బాధ్యతగా మారింది. కేప్టన్ అమరీందర్ సింగ్ ఇప్పుడు ఈ వితండవాదానికి ఎందుకు దిగారు, జగదీశ్ టైట్లర్ ఏ నేరమూ చేయలేదని ఆయనెందుకు అంటున్నారు? హింసాత్మక కల్లోలాల్లో పాల్గొన్నట్టుగా భావిస్తున్న వ్యక్తిపై ఈయన ఎందుకు సొంత

తీర్పునిస్తున్నారు? అంటే తన సొంత, రాజకీయ సంబంధాలు, బాధితుల అవసరాలకంటే కేప్టన్ గారికి ఎక్కువ అవసరమా?

## మరో కొలమానం ప్రకారం

భోపాల్ గాసు బాధితులకు వ్యతిరేకముగా నేను 'డా జోన్స్' తరపున వాదించినందుకు నన్ను తప్పుపట్టారు. డా జోన్స్ కు యూనియన్ కార్బైడుతో గానీ, భోపాల్ గాసు విషాదముతో గానీ ఎటువంటి సంబంధమూ లేదు. అది అమెరికాలోని ఒక పెద్ద ఆర్థిక వ్యవహారాల కంపెనీ. యాద్రుచ్చికముగా చూస్తే అది వాల్ స్ట్రీట్ జర్నల్ యొక్క యజమాని. భోపాల్ గాసు బాధితులకు వ్యతిరేకముగా వాదించిన న్యాయవాది ఎవరంటే అది అభిషేక మను సింఘ్వి, ఆయన కేప్టన్ అమరీందర్ సింగు గారి రాజకీయ పార్టీ యొక్క ప్రధాన సంవాద్దాత. నా వృత్తి పరముగా ఎన్నోవేలే మంది నా సేవలందుకొనే వారికి సలహాలు ఇచ్చాను, వారి తరపున వాదించాను. హింసకు పాల్పడని వ్యక్తిగానీ, కంపెనీ గానీ నా సేవలు పొందాలనుకొంటే, ఒక లాయరుగా వారికి సరైన సలహా ఇవ్వాల్సిన వృత్తి బాధ్యత నాపై ఉన్నది. అదే నేను చేసాను.

## హానిసేదుర్కొంటున్న భారత రక్షణ

ఎన్నికల ప్రచారం జరుగుతున్న సమయములో దేశ నలుమూలలా ఉన్న గతసైనికులు వందలాది మందిని నేను కలిసాను. వారు దేశం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు దానికి సేవ చేసారు. వారు దేశ భక్తి కలవారు, సద్భావము కలిగిన పౌరులు కూడా. వారందరికీ ఒకే ఆలోచన 'ఒకే ర్యాంకులో ఉన్న వారికందరికీ ఒకే స్థాయి పించను' అంశం, అదే వారి దీర్ఘ కాలిక కోరిక.

'ఒకే ర్యాంకులో ఉన్న వారికందరికీ ఒకే స్థాయి పించను' అన్న అంశంను బీజేపి దాని కార్యాచరణ ప్రణాళికలో చేర్చింది. మరోవైపు కాంగ్రెస్ గతసైనికులను పదేపదే మోసగిస్తున్నది. కొన్ని సంవత్సరాల క్రితం, బడ్జెట్టు ప్రసంగములో భాగముగా ఈ కోరికను మన్నిస్తున్నట్టుగా ఆర్థిక మంత్రి ప్రకటించారు. ఆ తరువాత తెలిసింది ఏమిటంటే అది వారిలో క్రొద్దిమందికి మాత్రమే వర్తిస్తుందని. ఈ సంవత్సరంకూడా బడ్జెట్టు ప్రసంగములో భాగముగా ఈ కోరికను మన్నిస్తున్నట్టుగా ఆర్థిక మంత్రి ప్రకటించారు. మరోసారి గతసైనికులను మోసం చేసారు. ఆ కోరికను అమలు చేసేందుకు అవసరమైన నోటిఫికేషన్ ను ఇంకా విడుదల చేయలేదు.

భారత రక్షణ సంసిద్ధత దీనితో సమానముగా చింతించదగిన విషయం. మన రక్షణ శాఖ కొనుగోళ్ళు పూర్తిగా దెబ్బతిన్నాయి. రక్షణ మంత్రి ఎ.కే. ఆన్తోనీ గారి అనిర్ణయము దీనికి ప్రధాన కారణము. ఇప్పుడు మన దేశ భౌగోళిక, వ్యూహాత్మక పరిస్థితులు మారాయి. పాకిస్తాను-చైనాల సంబంధాలు ఉనికిలోకి వచ్చాయి. చైనా మాటతీరు పటిష్టం అయ్యింది, సరిహద్దు సంబంధాలలో పాకిస్తాను ప్రవర్తన ఊహకందని విధంగా ఉండడంతో పూర్తీ అప్రమత్తముగా ఉండాల్సి వస్తున్నది. అయినప్పటికీ రక్షణ సామాగ్రి ఆధునీకరణ లోపభూయిష్టముగా ఉన్నది. కాలం చెల్లిన సాంకేతికతను మార్చి క్రొత్త సాంకేతిక ఆయుధాలను కల్పించాలి. పాకిస్తానుపై రక్షణ అప్రమత్తంలో భారత దేశానికి ఉన్న ఆధిక్యత తరిగింది. 15000 కిమీల అంతర్జాతీయ సరిహద్దు కలిగిన ఏ దేశం కూడా కాలంచెల్లిన ఆయుధాలపై ఆధార పడజాలడు. ఇటీవల భారత సబ్మెరైన్లలో జరిగిన విషాద సంఘటనలు నావికా దళములోని కాలం చెల్లిన ఆయుధాలను సూచిస్తున్నది. ఒక వైపు చైనా సరిహద్దులలో మౌళిక సదుపాయాలను పెంపొందించు కొంటుంటే, మనము ఆ రంగాన్ని విస్మరించాము.

'జాతీయ అవసరాలకు అత్యంత ప్రాధాన్యం' ఇచ్చే పార్టీగా బీజేపి దేశ రక్షణ సంసిద్ధతకు గట్టిగా కట్టుబడి ఉన్నది.

*****